ఈ-పేపర్ తెలుగు డైలీ


# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 03, డిసెంబర్ 2023

## తుపానుగా మారుతోన్న వాయుగుండం.. ఏపీకి పొంచి ఉన్న ముప్పు



**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, డిసెంబర్ 02:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం తుపానుగా మారి విజృంభించబోతోంది. ఈ తుపానుకు 'మిచౌంగ్' గా నామకరణం చేశారు. ఈ మిచౌంగ్ తుపాను ఈ నెల 5న మచిలీపట్నం, నెల్లూరు మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం బంగాళాఖాతంలోని వాయుగుండం.. నెల్లూరు, మచిలీపట్నానికి వందల కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఈ నెల 5న నెల్లూరు- మచిలీపట్నం మధ్య 90 కిలోమీటర్ల వేగంతో తుపాను తీరం దాటనుంది. దాంతో.. వచ్చే మూడు, నాలుగు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ముఖ్యంగా.. ఏపీకి మిచౌంగ్ తుపాను ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే.. కోస్తాంధ్ర వైపు తుపాను దూసుకొస్తోంది. దాంతో.. కోస్తాంధ్ర జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ప్రకాశం, నెల్లూరు, తిరుపతిలోనూ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో.. ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయింది. అన్ని జిల్లాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు అధికారులు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ.



# కాసేపట్లో అంబర్‌పేట కౌటింగ్

- నల్లకుంట 1 వ బూతుతో ప్రారంభమై 239తో తిరిగి నల్లకుంటకు చేరిక
- ఉదయం 11గంటకు కల్లా టెన్షన్ కు ఓ అంచనా
- మొత్తం 14 టేబుల్లు.. 18 రౌండ్లు ..సాయంత్రం కల్లా రిజల్ట్ పై ఫుల్ క్లారిటీ



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 02:** గత కొన్ని నెలలుగా జరుగుతున్న ఎన్నికల సమరానికి నేడు తెరపడనుంది. తొలి ఫలితాల కోసం అటు అభ్యర్థులకు ఇటు ఆయా పార్టీల క్యాడర్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అంబర్ పేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే తామే గెలుస్తామని ధీమాలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసింది. అంబర్ పేట నియోజకవర్గానికి సంబధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని నారాయణ గూడా రెడ్డీ కాలేజీలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏర్పాటు చేశారు. మొత్తం 14 టేబుల్లలో 18 రౌండ్లు లెక్కించనున్నారు. నల్లకుంట డివిజన్ బూతు నంబరు 1 నుంచి ప్రారంభమవుతున్న కౌంటింగ్ ప్రక్రియ అదే డివిజన్ 239 తో ముగియనుంది. కాగా మొత్తం నియోజకవర్గం లో ఓటింగ్ శాతం 52. 50 గా నమోదు కాగా ఈ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ షురూ కానుంది.

### పకడ్బందీగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో కలసి శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ నారాయణ గూడ రెడ్డీ కాలేజీలోని కౌంటింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి మాక్ కౌంటింగ్ నిర్వహించారు. అలాగే కౌంటింగ్‌పై సిబ్బందికి మరోసారి అవగాహన కల్పించారు. కౌంటింగ్ నిర్వహణలోని ఎన్నికల కమిషన్ నిబంధనల, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు.

### ఇలా జరగనున్న లెక్కింపు ప్రక్రియ..!

స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ఈవీఎంల తరలింపు ప్రక్రియ సీసీ టీవీ కెమెరాలలో రికార్డు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుల్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధుల్లో ఉంటారు. నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయి. ఉ.6 గం.లకు ఆబ్జార్వర్, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరుస్తారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో పాటు ఈవీఎంల్లోని ఓట్లను కూడా లెక్కిస్తారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాక ఈవీఎంలను ఓపెన్ చేసేవారు. కానీ ఈసారి బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేకంగా టేబుళ్లను ఏర్పాటు చేశారు.

### 8 గంటల నుంచే కౌంటింగ్ షురూ

ఈ ఉదయం 8గంటలకే ఈవీఎంల్లోని ఓట్లను కూడా లెక్కించడం ప్రారంభిస్తారు. 500 బ్యాలెట్ పేపర్లకు ఒక్క టేబుల్‌ను ఏర్పాటు చేశారు. ఓట్ల సంఖ్యను బట్టి బ్యాలెట్ పే అలాగే హెూం ఓటింగ్ లెక్కింపునకు టేబుల్‌ను ఏర్పాటు చేశారు. హెూం ఓటింగ్ ఓట్లను, ఫస్ట్ రౌండ్‌లో ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు తర్వాత వచ్చిన ఫలితానికి యాడ్ చేసి ప్రకటిస్తారు. 20 నిముషాలకో రౌండ్ ఫలితం వెల్లడికానున్ననేపథ్యంలో 18రౌండ్లతో ఉన్న అంబర్ పేటకు సంబంధించిన తుది ఫలితం అధికారికంగా ఈ మధ్యాహ్నం లేదా సాయంత్రం వరకు వెల్లడయ్యే అవకాశం ఉంది.

### లాటరీ పద్ధతిని వీవీ ప్యాట్ల లెక్కింపు..

అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 ఈవీఎంలను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి వీవీ ప్యాట్ల స్లిప్పులను లెక్కించనున్నారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే బ్లాక్ కవర్లలో భద్రపర్చి సీల్ చేస్తారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని కూడా వీడియో గ్రాఫీ చేయనున్నారు. ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత ఆ రౌండ్ లో ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్ల వివరాలను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన పోర్టల్ లో నమోదు చేస్తారు. ప్రతి రౌండ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఫలితాలు మీడియా సెంటర్ ద్వారా విడుదల చేయనున్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతిని నిషేధించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.




కౌంటింగ్ కు రెడీ గా ఉన్న నారాయణ గూడ రెడ్డి ఉమెన్స్ కాలేజీ

### గెలిచే ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ హైకమాండ్ అలర్ట్..

# రంగంలోకి డీకే శివకుమార్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** తెలంగాణ ఎన్నికలకు సంబంధించి అత్యంత కీలకమైన ఓట్ల లెక్కింపు నేడు జరుగుతుండటంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి చాలా పకడ్బందీగా వ్యవహరించేందుకు సమాయత్తమైంది తమ పార్టీ అధికారంలోకి వస్తుందని గట్టిగా నమ్ముతున్న కాంగ్రెస్.. గెలిచిన అభ్యర్థులు చేజారిపోకుండా చూసేందుకు పావులు కదుపుతోంది. ఈ విషయంలో పరిస్థితిని పరిశీలించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపించింది. తమ అభ్యర్థులంతా తమ పార్టీతోనే ఉంటారని డీకే శివకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, తమ పార్టీ అభ్యర్థులు కొందరితో బీఆర్ఎస్ పెద్దలు నేరుగా మాట్లాడారని ఆరోపించారు. తమ అభ్యర్థులు ఈ వ్యవహారంపై తమకు పూర్తి సమాచారం అందించారని శివకుమార్ వెల్లడించారు. సాధారణంగా ఎగ్జిట్ పోల్స్‌ను తాను నమ్మనని, తాను సొంత పోస్ట్ పోల్ సర్వేలు చేయిస్తానని డీకే శివకుమార్ చెప్పారు. తన సొంత సర్వే ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్‌కు పెద్ద వేవ్ ఉందని తెలిపారు. తెలంగాణ, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పవర్‌లోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలను కేసీఆర్ లాక్కోవడం ఈసారి కుదరదన్నారు. తెలంగాణ, మధ్యప్రదేశ్‌లో గెలిచే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్టులకు తరలించే ప్రశ్నే ఉత్పన్నం కాదని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎవరూ కొనలేరని వారంతా పార్టీకి విధేయులంటూ డీకే పేర్కొన్నారు.



# కౌంటింగ్‌కు అంతా సిద్ధం

## హైదరాబాద్‌లో కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. కౌంటింగ్ నేపథ్యంలో.. శనివారం సికింద్రాబాద్ వెస్లీ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను ముందుగా పరిశీలించారు. అనంతరం అంబర్ పేట్ జీహెచ్ఎంసి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మలక్ పేట్ కౌంటింగ్ సెంటర్, ప్రొ.జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ కౌంటింగ్ సెంటర్, దోమలగూడ ఏ.వి కాలేజ్ లో ఏర్పాటు చేసిన ముషీరాబాద్ కౌంటింగ్ సెంటర్, నారాయణగూడ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఉమెన్స్ కాలేజ్ (జి.ఎఫ్ అండ్ ఓపెన్ గ్రౌండ్) ఏర్పాటు చేసిన అంబర్ పేట్ కౌంటింగ్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పరిశీలించారు. అనంతరం.. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో ఏర్పాటు చేసిన సనత్ నగర్ కౌంటింగ్ సెంటర్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యాతో కలిసి ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ%ా% కౌంటింగ్ సెంటర్ లోకి ఎవ్వరికీ సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. ఏజెంట్లు, కౌంటింగ్ నియమించిన సిబ్బంది అందరూ ఉదయం 5 గంటల వరకు కౌంటింగ్ సెంటర్ కు రావాలని తెలిపారు. కౌంటింగ్ కు 14 టేబుల్ ఏర్పాటు చేయగా.. మూడంచెల బందోబస్తు, మొదటి దశలో సివిల్ పోలీస్, రెండవ దశలో స్టేట్ ఆర్మీ పోలీస్, మూడవ దశలో కేంద్ర బలగాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, ఉదయం 9 గంటలకు ఈవీఎంల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. ఉదయం 9:30 గంటలకు మొదటి రౌండ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు ముగుస్తుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఒక్కో నియోజకవర్గానికి ఒక సాధారణ పరిశీలకులను నియమించిందని, సాధారణ పరిశీలకుల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని రోనాల్డ్ రోస్ తెలిపారు.

# పూర్తి ధీమాతో గులాబీ దళపతి

## ప్రగతిభవన్‌కు రంగులు దానికి సంకేతమేనా?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** నేడు తేలనున్న భవితవ్యంపై గులాబీ పార్టీ పూర్తి ధీమాతో ఉంది. రాష్ట్రాన్ని మళ్లీ పాలించేది బీఆర్?ఎస్? పార్టీయేనని ఆ పార్టీ అధినేత నుంచి అభ్యర్థుల వరకూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ చూసి గాబరా పడొద్దని, వాస్తవ ఫలితాలు అనుకూలంగా ఉంటాయని నేతలకు కేసీఆర్, కేటీఆర్ చెబుతున్నారు. పోలింగ్?పై వివిధ ఏజెన్సీలతో నివేదికలు తెప్పించుకొని రెండు రోజులుగా విశ్లేషిస్తున్న సీఎం కేసీఆర్ ప్రగతిభవన్?లో కేటీఆర్, హరీశ్?రావు, ఇతర ముఖ్య నేతలతో సమాలోచనలు జరిపారు. ఫలితాల వెల్లడికి సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రమంతటా ఉత్కంఠ పెరుగుతుండగా భారత రాష్ట్ర సమితి మాత్రం విజయంపై పూర్తి ధీమా వ్యక్తం చేస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తలకిందులవుతాయన్న విశ్వాసంతో గులాబీ పార్టీ కనిపిస్తోంది. పోలింగ్ సరళిపై వివిధ ఏజెన్సీలతో నివేదికలు తెప్పించి బీఆర్ఎస్ ముఖ్య నేతలు విశ్లేషించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రగతిభవన్?లో రెండు రోజులుగా కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర ముఖ్య నేతలతో చర్చించారు. ఎగ్జిట్ పోల్స్?తో పరేషాన్ కావొద్దని, మళ్లీ బీఆర్?ఎస్? పార్టీనే విజయం సాధించబోతున్నదని ప్రగతిభవన్ వెళ్లిన పార్టీ నేతలతో సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అరుదైన గౌరవం

## యూఎస్ ప్రెసిడెన్షియల్ గోల్డ్ మెడలియన్ అవార్డు కైవసం



**ఇయ్యాల్టి న్యూస్, వెదర్ , డిసెంబర్ 02:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అత్యున్నత పురస్కారం దక్కింది. యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెన్షియల్ గోల్డ్ మెడలియన్ అవార్డును ఆయన అందుకున్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్ రెడ్డికి అవార్డును యూఎస్ ప్రతినిధులు అందజేశారు. పర్యాటక రంగాన్ని, సంస్కృతిని ప్రోత్సహించడంతో దేశఖ్యాతి యూఎస్ వరకే కాకుండా గ్లోబల్ వైడ్ గా వ్యాపించిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారని ఆ దేశ ప్రతినిధులు వివరించారు. అంతేకాకుండా ఈ శూన్య రాష్ట్రాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గాను కిషన్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందించినట్లు స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెన్షియల్ గోల్డ్ మెడలియన్ అవార్డు అందుకున్న తొలి భారతీయ రాజకీయ నేతగా కిషన్ రెడ్డి నిలిచారు.

# పకడ్బందీ ఏర్పాట్లు

## తెలంగాణ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** తెలంగాణ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధంచి కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామంటున్నారు సీఈవో వికాస్‌రాజ్. కౌంటింగ్ కోసం మొత్తం 1766 టేబుల్స్ ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 28 టేబుల్స్, మిగిలిన నియోజకవర్గాల్లో 14 చొప్పున ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉండనున్నారు. ఒక్కో టేబుల్ దగ్గర మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లను కేటాయించారు.

# నేడే నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కౌంటింగ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** భాతర దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కాసేపట్లో జరగనుంది. ఇందు కోసం అధికారులు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. గత నెలలో జరిగిన తెలంగాణ, చత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.. అయితే, మిజోరం మినహా నాలుగు రాష్ట్రాల్లో కౌంటింగ్ రేపు ఉదయం 8 గంటలకు స్టార్ట్ అవుతుంది. సాయంత్రానికి ఓట్ల లెక్కింపు పూర్తి అయిపోతుంది. అయితే, తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తైన తర్వాత ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు చేపడతారు. రేపు ఉదయం 10.30 గంటల కల్లా ఎవరు ఆధిక్యంలో ఉన్నారో అనే వివరాలు వెల్లడవుతాయి. మరో నాలుగైదు నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల్లోని అసెంబ్లీ ఎన్నికలను దేశంలోని అన్ని పార్టీలు సెమీఫైనల్స్ గా చూస్తున్నాయి. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రజలు ఈ ఎన్నికల ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. ఇక, కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర బలగాలతో పటిష్ట భద్రత కొనసాగుతుంది. అయితే, నవంబర్ 30వ తేదీ నాడు సాయంత్రం తెలంగాణలో పోలింగ్ పూర్తికాగానే ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ రిలీజ్ అయ్యాయి. తెలంగాణ, ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలిపాయి. ఛత్తీస్ గడ్ లో హంగ్ వచ్చే ఛాన్స్ ఉందని పలు సర్వేలు పేర్కొన్నాయి. మధ్యప్రదేశ్ లో బీజేపీ వస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఇక, మిజోరంలో స్థానిక పార్టీల ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఈ సర్వేల్లో వెల్లడైంది. అయితే, రేపు మిజోరం ప్రజలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్నందున అక్కడి రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం కౌంటింగ్ తేదీని ఎల్లుండికి ఛేంజ్ చేసింది. ఛత్తీస్‌గఢ్ లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. నవంబర్ 7, 17 తేదీల్లో పోలింగ్ జరిగింది. ఈ రాష్ట్రంలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 46 సీట్లలో గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుంది.. అలాగే, మధ్యప్రదేశ్ లో 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరిగింది. ఇక్కడ 116 స్థానాలు గెలుచుకున్న పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అలాగే, రాజస్థాన్ లో 199 స్థానాలకు నవంబర్ 25న పోలింగ్ జరిగింది. ఇక్కడ 101 స్థానాల్లో విజయం సాధించిన పార్టీ అధికార పీఠాన్ని దక్కించుకోనుంది. మరో వైపు తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 30న పోలింగ్ జరగ్గా.. ఇక్కడ 60 స్థానాల్లో గెలిచిన పార్టీ అధికార పీఠాన్ని దక్కించుకోనుంది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ ఆదివారం 03, డిసెంబర్ 2023


## మంచు కురిసె.. మ్యాచ్ నిలిచె.. మునిచ్‌ను ముంచెత్తిన హిమపాతం

**ఇయ్యాల్టి న్యూస్, స్పోర్ట్స్, డిసెంబర్ 02:** ప్రముఖ ఫుట్‌బాల్ లీగ్ బుండెస్లిగలో బెరిన్ మునిచ్ %--% యూనియన్ బెర్లిన్ మధ్య శనివారం జరగాల్సిన మ్యాచ్ మంచు కారణంగా రద్దైంది. జర్మనీలో గతకొన్నిరోజులుగా కురుస్తున్న మంచు కారణంగా రవాణాతో పాటు ప్రజలకు సాధారణ కార్యకలాపాలు కూడా కష్టమవుతుండగా తాజాగా దక్షిణ జర్మనీ లోని మునిచ్ వేదికగా జరగాల్సిన మ్యాచ్ కూడా హిమపాతం కారణంగా రద్దైంది. మ్యాచ్ ఆరంభానికి ఐదున్నర గంటల ముందే మంచు తీవ్రంగా కురవడంతో ఆటగాళ్ల భద్రత రీత్యా ఆటను నిలిపేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. స్టేడియానికి రాకపోకలు సాగించే రహదారిపై మంచు విపరీతంగా కురిసింది. వాతావరణ పరిస్థితుల కారణంగా రద్దైన ఈ మ్యాచ్‌ను త్వరలోనే మళ్లీ నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. మునిచ్‌లో గత వారం రోజులుగా కురుస్తున్న హిమపాతం కారణంగా ఈ లీగ్‌లో తదుపరి మ్యాచ్‌లు కూడా సవ్యంగా సాగే అవకాశాలు తక్కువే ఉన్నాయి.



## తెలంగాణ పోలీసులపై ఏపీలో పలు సెక్షన్ల కింద కేసు నమోదు

- ముదురుతున్న నాగార్జున సాగర్ డ్యామ్ వివాదం
- శుక్రవారం ఏపీ పోలీసులపై కేసు పెట్టిన తెలంగాణ పోలీసులు
- శనివారం తెలంగాణ పోలీసులపై కేసు నమోదు చేసిన ఏపీ పోలీసులు




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ,, డిసెంబర్ 02:** నాగార్జున సాగర్ డ్యామ్ వివాదం ముదురుతోంది. తాజా వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చును రాజేస్తోంది. తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజున దాదాపు 500 మంది ఏపీ పోలీసులు డ్యామ్ లో సగ భాగాన్ని స్వాధీనం చేసుకుని, కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ ఘటనపై తెలంగాణ పోలీసులు కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించారు. భారీ సంఖ్యలో తెలంగాణ పోలీసులు కూడా సాగర్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో నిన్న ఏపీ పోలీసులు, అధికారులపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈరోజు తెలంగాణ పోలీసులపై ఏపీ పోలీసులు సెక్షన్ 447, 341, రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు కేశారు. పల్నాడు విజయపురి పోలీస్ స్టేషన్ లో ఏపీ ఇరిగేషన్ అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు బుక్ చేశారు. సాగర్ డ్యామ్ పై తమ విధులను తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారని తమ ఫిర్యాదులో ఏపీ అధికారులు పేర్కొన్నారు.


## కృష్ణా జలాలపై కేంద్రం వీడియో కాన్ఫరెన్స్... హాజరైన ఏపీ సీఎస్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో కేంద్రం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి, కేఆర్ఎంబీ అధికారులు నిర్వహించిన ఈ సమావేశానికి ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి హాజరయ్యారు. సీఎస్ జవహర్ రెడ్డి ఏపీ తరఫున పలు అంశాలను జలశక్తి శాఖకు వివరించారు. కృష్ణా జలాల పంపిణీ, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై వివరణ ఇచ్చారు. విద్యుదుత్పత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం నీటిని విచక్షణ రహితంగా వాడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి వాడకానికి తెలంగాణ ప్రభుత్వానికి ఓ పరిమితి అంటూ లేకుండా పోయిందని కేంద్రానికి వివరించారు. శ్రీశైలం డ్యామ్ నుంచి విద్యుదుత్పత్తి కోసం విడుదల చేసిన నీటిని మళ్లీ నాగార్జునసాగర్ నుంచి సాగుకు వాడుకుంటున్నారని తెలిపారు. ఇలా రెండు విధాలుగా తెలంగాణ ప్రయోజనం పొందుతోందని వివరించారు. ఏపీ వాడుకోవాల్సిన నీటిని తెలంగాణ వాడుకుంటోందని పేర్కొన్నారు. ఏపీ వాటా నీటిని శ్రీశైలం నుంచి వాడుకునే పరిస్థితి ఉండడంలేదని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ చేతుల్లో ఉండగా, ఎడమవైపున ఉన్న విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ తీసేసుకుందని సీఎస్ జవహర్ రెడ్డి వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడివైపు భాగం ఏపీ భూభాగంలోనే ఉందని, ఆ భాగాన్ని కూడా తెలంగాణ తన అధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. నీటి విడుదల కోసం తెలంగాణకు విజ్ఞప్తులు చేయాల్సి వస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, నాగార్జునసాగర్ వద్ద ఏపీ భూభాగంలోని కుడి వైపు ప్రాంతాన్ని తాము అధీనంలోకి తీసుకుంటామని సీఎస్ కేంద్ర జలశక్తి శాఖకు వివరించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సూచనల మేరకే నీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా నదీ ప్రాజెక్టులపై రాష్ట్రాల పరిధిని కేఆర్ఎంబీ నిర్ణయించాలని జవహర్ రెడ్డి కోరారు. అప్పటి వరకు నాగార్జున సాగర్ వద్ద పోలీసులను మోహరిస్తామని వెల్లడించారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు తాము గతంలోనే అంగీకరించామని, కానీ ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీరు అవసరం అని ఇండెంట్ ఇచ్చామని, ఏపీ ఇండెంట్ పై కేఆర్ఎంబీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని సీఎస్ జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగర్ నుంచి నీటి నిలుపుదలకు అంగీకరిస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబరు 6న ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరవుతామని వెల్లడించారు.

## అయోధ్య రామయ్య ప్రాణప్రతిష్ఠకు 6000 మంది అతిథులు

- జనవరి 22న అయోధ్య రామయ్య ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమం
- దేశం నలుమూలల నుంచి హాజరు కానున్న సాధుసంతులు
- పోస్టు ద్వారా తొలి ఆహ్వానపత్రిక అందుకున్న మహంత్ విష్ణుదాస్




**ఇయ్యాల్టి న్యూస్, అయోధ్య, డిసెంబర్ 02:** అయోధ్యలో నిర్మించిన రామాలయంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి 600 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపింది. జనవరి 22న అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరగనుంది. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకానున్న వారిలో సాధు సంతులు, ప్రధాని నరేంద్రమోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సహా పలువురు వీవీఐపీలు ఉన్నారు. పోస్టు ద్వారా ఆహ్వానపత్రికలు పంపడంతోపాటు వాట్సాప్ ద్వారా పీడీఎఫ్ ఫైళ్లు కూడా పంపించారు. అతిథులు తమ ఆధార్ కార్డులను విధిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానిస్తారు. మెగా ప్రాణ ప్రతిష్ఠకు రాముడి ఆశీర్వాదంతో తనకు తొలి ఆహ్వాన పత్రిక అందిందని మహంత్ విష్ణుదాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి సాధుసంతులు వస్తున్నట్టు తెలిపారు.

## ఆయనే నా హీరో: కవిత

- తన తండ్రి కేసీఆర్ తన హీరో అన్న కవిత
- కేసీఆర్ వీడియోను షేర్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ
- వైరల్ అవుతున్న కవిత ట్వీట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా చేసిన ఒక ట్వీట్ వైరల్ అవుతోంది. తన తండ్రి, ముఖ్యమంత్రి కేసీఆర్ నడుస్తున్న ఒక వీడియోను షేర్ చేసిన కవిత... 'మై హీరో' అని కాప్షన్ పెట్టారు. ఈ వీడియోను చూసిన బీఆర్ఎస్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు వీడియోలో కేసీఆర్ నడుస్తుంటే... ఆయనంటే ఒక హీరో ఫీలింగ్, చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగాం అంటూ బ్యాక్ గ్రౌండ్ లో మాటలు వినిపిస్తాయి.



## కాయ్ రాజా కాయ్ - కామారెడ్డి ఫలితంపై జోరుగా బెట్టింగ్‌లు



**ఇయ్యాల్టి న్యూస్, కామారెడ్డి , డిసెంబర్ 02:** తెలంగాణలో ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. ఈ తరుణంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా కామారెడ్డి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి పోటీ చేస్తుండటంతో అందరి ఫోకస్? ఈ నియోజకవర్గంపై పడింది. బెట్టింగ్? రాజాలు సైతం లక్షల్లో పందెం కాస్తున్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గెలుపు గుర్రాలు ఎవరనే దానిపై బెట్టింగులు ఊపందుకుంటున్నాయి. ఏ నియోజకవర్గమైతే ఎక్కువ ఆసక్తిని కలిగిస్తుందో అలాంటి నియోజకవర్గాలే లక్ష్యంగా బెట్టింగ్? నిర్వాహకులు రంగంలోకి దిగుతున్నారు. ప్రస్తుతం ఇలాంటి నియోజకవర్గాల్లో కామారెడ్డి ఒకటి. ఎందుకంటే బీఆర్ఎస్ అభ్యర్థి సీఎం కేసీఆర్?, కాంగ్రెస్? అభ్యర్థి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి స్థానిక వ్యక్తి వెంకట రమణారెడ్డి అయినందున ఈ నియోజకవర్గంపై బెట్టింగ్?లు జోరందుకున్నాయి. దీంతో కామారెడ్డి ఫలితంపై స్థానికులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. కామారెడ్డి ఫలితంపై నియోజకవర్గం అవతల సైతం బెట్టింగ్ జోరుగా సాగుతోంది. స్థానికంగానే కాకుండా జిల్లాలోని ఓ మండలంలో రూ. లక్షల్లో పందెం పెడుతున్నారు. రాష్ట్ర రాజధానిలోనూ ఇక్కడి ఫలితంపై ఉత్కంఠ నెలకొనడంతో అక్కడా జోరుగా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. కామారెడ్డిలో విజయం కోసం అన్ని పార్టీల అభ్యర్థులు అవిశ్రాంతంగా శ్రమించారు. అయితే నియోజకవర్గంలో గెలిచేది ఎవరనేది నిఘా వర్గాల అంచనాలకు కూడా అందని పరిస్థితి ఏర్పడింది.

## ఓట్ల లెక్కింపుపై సీపీ, ఎస్పీలతో డీజీపీ అంజనీ కుమార్ సమీక్ష




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. సీపీలు, ఎస్పీలతో డీజీపీ శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై సమీక్షించారు. లెక్కింపు కేంద్రాల వెలుపల పటిష్ఠ నిఘా పెట్టాలని, కేంద్రాల లోపల సైతం దృష్టి సారించాలని అంజనీ కుమార్ సూచించారు. చివరి రౌండ్లలో ఉత్కంఠగా ఉండే అవకాశం ఉంటుందని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఎవరినీ గుమిగూడనివ్వొద్దని, పికెటింగ్ చేయడంతో పాటు అదనపు బలగాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ప్రతీకారదాడులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఎవరు గెలుపొందిన పోలీసులకు సహకరించేలా వివరించాలని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి విఘాతం లేకుండా ఎన్నికల బందోబస్తు నిర్వహించామని, ఈ రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సీపీలు, ఎస్పీలను అంజనీ కుమార్ ఆదేశించారు.

## బీఆర్ఎస్ పార్టీపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాం: రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 02:** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ ను కలిసింది. బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపిస్తూ, సీఈఓ వికాస్ రాజ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. దీనిపై సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి పోస్టు పెట్టారు. రైతుబంధు పేరిట రూ. 6 వేల కోట్ల మేర నిధుల విడుదలకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తోందని, తమకు ఇష్టమైన కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చేందుకు ప్రయత్నిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. ధరణి పోర్టల్ ను కూడా తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారని, ఆస్తుల యాజమాన్య హక్కులను కేసీఆర్ కుటుంబ సభ్యుల పేరిట బదలాయిస్తున్నారని ఆరోపించారు.

## అభ్యర్థులెవరూ కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటకు రావొద్దు :ఏఐసీసీ కీలక ఆదేశాలు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 02:** నేడు ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టిన వేళ అసలు ఫలితాలు కూాంంంంండా తమకు అనుకూలంగా ఉండి తెలంగాణలో అధికారం చేపట్టబోతున్నామని హస్తం పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పట్టు జారకుండా ఉండేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం పటిష్ఠ చర్యలు చేపడుతోంది.

## 'మెలోడీ'..కాప్ 28లో గుడ్ ఫ్రెండ్స్.. మోదీతో సెల్ఫీ దిగి ఆసక్తికర పోస్ట్ చేసిన ఇటాలియన్ ప్రధాని..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02: వరల్డ్ క్లైమేట్ యాక్షన్ సమ్మిట్.. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ కాప్ 28వ సమ్మిట్ దుబాయ్ వేదికగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు, యూకే ప్రధాని రిషి సునక్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, యూరోపియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ సహా ప్రపంచ నేతలంతా హాజరయ్యారు. కాప్ 28 వరల్డ్ క్లైమేట్ యాక్షన్ సమ్మిట్ శిఖరాగ్ర సమావేశంలో ప్రపంచ వాతావరణ మార్పులపై కీలక చర్చ జరిగింది. ఈ క్రమంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆసక్తికర పోస్ట్ చేశారు. దుబాయ్‌లో జరుగుతున్న పార్టీల 28వ కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి తీసుకున్న సెల్ఫీని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. కాప్లో గుడ్ ఫ్రెండ్స్.. చ మోదీ" అంటూ ఇటాలియన్ ప్రధాని మెలోని ఇన్‌స్టాగ్రామ్‌లో రాశారు.ప్రధాని మోదీ ఇటాలియన్ కౌంటర్ గురించి మెలోని ప్రస్తావించారు. స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం రెండు దేశాల ప్రయత్నాల గురించి మాట్లాడారు. కాప్ 28 సమ్మిట్ సందర్భంగా ఇటలీకి చెందిన న కలిశారు. సుస్థిరమైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం భారతదేశం, ఇటలీల మధ్య సహకార ప్రయత్నాల కోసం ఎదురు చూస్తున్నాను"అని ప్రధాని మోదీ ఎక్స్‌లో షేర్ రాశారు.

## కిలాడీ లేడీస్.! పెళ్లి, షాపింగ్ అంటూ వచ్చి.. ఖరీదైన చీరలతో ఉడాయించి .!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** ఉపాధి కోసం ఇంట్లో బట్టల దుకాణం నడుపుతున్నారా? అయితే జాగ్రత్త%ా% షాపింగ్ అంటూ వచ్చి దుకాణంలో ఉన్న విలువైన వస్తువులను కాజేసి ఉడాయిస్తున్నారు. సాధారణంగా దొంగతనాలు ఎవరూ లేని సమయం లోనో.. రాత్రి సమయం లోనో జరుగుతుంటాయి. కానీ కొందరు కిలాడీలు ఎంతో చాకచక్యంగా పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారు. షాపింగ్ అంటూ వచ్చిన విలువైన చీరలతో ఉడాయించారు కొందరు మహిళలు. ఈ ఘటన అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది. అనంతపురం జిల్లా లోని నార్పల మండలం లోని కేశేపల్లిలో కేశవ, జానకి దంపతులు ఇంట్లోనే బట్టల షాపు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు కారులో వచ్చి ఆ ఇంటిముందు ఆగారు. దుకాణంలోకి వెళ్లి ఇంట్లో పెళ్లి ఉంది చీరలు కావాలి చూపించమన్నారు. ఖరీదైన పట్టుచీటరలు చూపించమన్నారు. వారి వద్ద ఉన్న మంచి ఖరీదైన పట్టుచీరలు అన్నీ వారికి చూపించారు. చీరలు చూస్తున్న మహిళల్లో ఓ మహిళ కాస్త మంచినీళ్లు కావాలని చీరలు చూపిస్తున్న వ్యక్తిని అడిగింది. నీళ్లు తీసుకు రావడానికి లోపలకి వెళ్లగానే చీరలన్నీ బ్యాగులో సర్దేసి అక్కడినుంచి ఉడాయించారు ఆ కిలాడీ లేడీలు. దుకాణం ముందు స్టార్ట్ చేసుకొని రెడీగా ఉన్న కారులో మహిళలు ఉడాయించారు. కేశవ ఇంట్లో చోరీకి ముందు పక్కనే ఉన్న మరో షాపులోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాలు ఉండటంతో అక్కడినుంచి వచ్చేసి సీసీ కెమెరాలు లేని కేశవ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మంచినీళ్లు తెచ్చిన యజమానికి అక్కడ మహిళలు, చీరలూ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పక్క దుకాణంలోని సీసీ పుటేజీ ఆధారంగా నిందితులకోసం గాలింపు చేపట్టారు.

## కూలే ప్రమాదంలో లీనింగ్ టవర్ .. ఇటలీ పట్టణంలో హై అలర్ట్

### మొహెంజోదారో కాలం నాటివి అంటున్న పురావస్తు శాస్త్రవేత్తలు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** భూమిని తవ్వుతున్న సమయంలో ఒకొక్కసారి మన పూర్వాకుల చరిత్రను, వైభవాన్ని తెలియజేసే విధంగా రకరకాల వస్తువులు లభిస్తూ ఉంటాయి. పూర్వకాలంలో మానవులు తమ సంపదను బిందెల్లో దాచిభూమిలో పాతి పెట్టేవారని చారిత్రుకులు చెబుతూ ఉంటారు. ఒకొక్కసారి ఇలాంటి సంపద తవ్వకాలలో బయల్పడతాయి. ఇలా భూమిలో దాచిన సంపదలు కొన్నిసార్లు భూమి అట్టడుగు పొరల్లో.. కొన్నిసార్లు సముద్రంలో కలిసిపోతాయని వాటిని శోధించి బయటకు తీస్తే విలువైన సంపద, నగలు కనిపిస్తాయి. ఇలాంటి పురాతన సంపాదన వెలుగులోకి వచ్చిన ఉదంతాలు, కథనాలు అనేకం తరచుగా వింటూనే ఉన్నాం. ప్రస్తుతం కూడా తవ్వకాల్లో వెలుగులోకి వచ్చిన ఓ నిధి గురించి జనాల్లో చర్చనీయాంశమైంది. కుషాణుల కాలం నాటి సంపద ప్రజల ముందుకు వచ్చింది.అయితే ఈ సంపాదన మన దాయాది దేశం పాకిస్తాన్ లో బయల్పడింది. 2000 సంవత్సరాల నాటి నాణేలతో కూడిన అత్యంత అరుదైన నిధి ఇక్కడ లభించింది. ఈ నిధిలోని చాలా నాణేలు రాగితో తయారు చేయబడ్డాయి, ఇవి బౌద్ధ దేవాలయ శిథిలాల తవ్వకాల్లో బయటపడ్డాయి. లైవ్‌సైన్స్ ఈ నిధికి సంబంధించిన నివేదికను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇది మధ్య ఆగ్నేయ పాకిస్తాన్‌లోని 2600 %దీజ% నాటి మొహెంజొదారో కాలం నాటి భారీ శిథిలాల్లో వెలుగులోకి వచ్చిందని పేర్కొంది.ఈ నిధి గురించి పురావస్తు శాస్త్రవేత్త.. గైడ్ షేక్ జావేద్ అలీ సింధీ మాట్లాడుతూ ఇది మొహెంజొదారో పతనం తర్వాత సుమారు 1600 సంవత్సరాల నాటిదని చెప్పారు. ఆ తర్వాత శిథిలాల మీద స్థూపం నిర్మించారు. త్రవ్వకాల్లో ఈ నాణేలను కనుగొన్న బృందంలో షేక్ జావేద్ కూడా ఒకరు.ఈ దొరికిన నాణేల రంగు పూర్తిగా ఆకుపచ్చగా ఉంది. ఎందుకంటే రాగి గాలిని తాకిన తర్వాత రంగు మారుతుంది. శతాబ్దాల తరబడి పాతిపెట్టి ఉండడంతో నాణేలు గుండ్రంగా ఒక రాయిలా మారాయని.. ఈ నిధి బరువు సుమారు 5.5 కిలోల బరువుంటుందని పురావస్తు శాస్త్రవేత్తలు తెలిపారు.

## ఈ ఒక్క చేప ధర ఏకంగా ఐదు లక్షలు.!

### ఇది ఓ రాష్ట్రానికి స్టేట్‌ఫిష్.. ఎక్కడో తెలుసా..?



**ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** గుజరాత్‌లో నాన్ వెజ్ తినే వారి సంఖ్య తక్కువ. అంటే గుజరాతీలు మాంసం, చేపలు వంటివి తక్కువగా తింటారట. అయితే బిజినెస్ పరంగా మాత్రం అన్ని రంగాలలోనూ ముందంజలోనే ఉంటుంది. గుజరాత్ సముద్రపు ఒడ్డున ఉన్న రాష్ట్రం కాబట్టి ఇక్కడ చేపల వ్యాపారం కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. ఇక్కడి నుండి చేపలు మన దేశానికే కాకుండా ప్రపంచం మొత్తానికి కూడా సరఫరా అవుతాయి. అందుకే ఇక్కడి ప్రభుత్వం చేపలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇటీవల, గ్లోబల్ ఫిషరీస్ కాన్ఫరెన్స్ ఇండియా 2023 కార్యక్రమంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఒక ప్రత్యేక చేపను రాష్ట్ర చేపగా ప్రకటించారు. దాని ప్రత్యేకత గురించి ఇక్కడ తెలుసుకుందాం.గుజరాత్ ప్రభుత్వం స్టేట్ ఫిష్‌గా ప్రకటించిన చేప పేరు ఘోల్ ఫిష్. ఈ చేప చాలా ప్రత్యేకమైనది. దీనికి విదేశాలలో మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా చైనాలో ఈ చేప అధిక ధరకు అమ్ముడవుతోంది. ముఖ్యంగా ఈ చేపను ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఇందులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నందున చైనా ప్రజలు కూడా ఈ చేపను ఎక్కువగా తింటారు.ఈ చేప మాంసం, దాని ఎయిర్ బ్లాడర్ కారణంగా ఈ చేపకు విపరీతమైన డిమాండ్ ఉంది. బీర్, వైన్ తయారీలో దీనిని ఉపయోగిస్తారు. ఘోల్ ఫిష్ మూత్రపు తిత్తులు (ఎయిర్ బ్లాడర్)ను అనేక ఔషధాల్లో ఉపయోగిస్తారు. ఘోల్ ఫిష్ మాంసం, ఎయిర్ బ్లాడర్‌ను వేర్వేరుగా విక్రయిస్తారు. ముంబై నుంచి ఎయిర్ బ్లాడర్ విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటుంది. చైనాతో సహా ఇతర ఆసియా దేశాలలో అధిక ధరకు అమ్ముడవుతోంది. దీని సహాయంతో చాలా ఫార్మా కంపెనీలు తమ మందులను తయారు చేస్తున్నాయి.ఈ చేపపై వెల్లడైన ప్రత్యేక కథనం ప్రకారం.. కిలో ఘోల్ చేప ధర రూ.5 నుంచి 15 వేల రూపాయల వరకు పలుకుతోంది. అయితే దాని ఎండిన ఎయిర్ బ్లాడర్ ధర మరింత ఎక్కువగా ఉంటుంది. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుండగా దీని ధర కిలో రూ.25 వేలకు చేరింది. ఈ చేపను గుజరాత్ రాష్ట్ర చేపగా ఎంచుకోవడం వెనుక కూడా ఇదే కారణం. దాని భారీ డిమాండ్ కారణంగా మత్స్యకారులు సైతం ఈ చేపను ఎక్కువగా వేటాడుతుంటారు. అందుకే గుజరాత్ ప్రభుత్వం దీనిని సంరక్షించడానికి పలు రకాల చర్యలు తీసుకుంటోంది.

## గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 178 మంది పాలస్తీనా ప్రజలు మృతి

### హమాస్‌తో ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** హమాస్‌తో ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన వెంటనే గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. హమాస్‌ను తుదముట్టించేంత వరకు యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహూ మాటలను నిజంచేస్తూ.. ఆ దేశ సైన్యం గాజా స్ట్రిప్‌పై బాంబుల వర్షం కురిపించింది. దీంతో కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 178 మంది పాలస్తీనా ప్రజలు మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడినట్లు తెలిపింది. ఈ దాడులతో గాజాలో మళ్లీ ఆసుపత్రుల్లో దారుణపరిస్థితులు ఏర్పడుతాయని ఐక్యరాజ్య సమితికి చెందిన పలు సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి.ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అక్టోబర్ 24న జరిగింది. మొదట నాలుగు రోజులే ఒప్పందం చేసుకున్నప్పటికీ, తర్వాత బందీల విడుదల కోసం మరో మూడు రోజులు పెంచారు. దీంతో ఇరువైపుల నుంచి దాడులు జరగలేదు. ఈ ఏడు రోజుల్లో గాజాకు మానవతా సాయం అందడంతోపాటు ఇరుపక్షాల మధ్య బందీల విడుదల జరిగింది. అయితే గడువు శుక్రవారం ఉదయంతో ముగియడంతో కాల్పుల విరమణను ఇంకొన్నిరోజులపాటు కొనసాగించాలని అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ కాల్పులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గాజాలో మరోసారి మారణహోహం కొనసాగుతున్నది.కాగా, హమాస్ బందీల్లో ఐదుగురు చనిపోయారని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. మృతుల కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఆ దేశ సైన్యం తెలిపింది. ఇంకా హమాస్ వద్ద 136 మంది బందీలుగా ఉన్నారని, వారిలో 17 మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది. కాల్పుల విరమణ సమయంలో హమాస్ 100 మంది బందీలను విడుదల చేయగా, ఇజ్రాయెల్ 240 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టిన విషయం తెలిసిందే.అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడితో ఇరు పక్షాల మధ్య యుద్ధం ప్రారంభమైంది. దీంతో ఇప్పటివరకు 15 వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించగా, 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు మృతిచెందారు. మరో 240 మందిని హమాస్ ఎత్తుకెళ్లిందని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. యుద్ధం వల్ల సుమారు 10.7 లక్షల మంది గాజాను విడిచివెళ్లారు. అక్కడ ఉన్నవారిని నీరు, ఆహారంతోపాటు ఇతర నిత్యావసరాలు అందక ఇబ్బంది పడుతున్నారని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గెటెర్రెస్ ఆవేదన వ్యక్తంచేశారు.

## వార్నీ ఇదెక్కడి విడ్డూరం.. సీసీ రహదారిపై అడ్డంగా గోడ నిర్మాణం

### ఎందుకో తెలిస్తే అవాక్కే..!




**ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** పల్నాడు జిల్లా అంటేనే పౌరుషానికి ప్రతీక%ా% పగ ప్రతీకారాలు ఇక్కడ రాజ్యమేలుతుంటాయంటారు. చిన్న చిన్న వివాదాలకే పెద్ద పెద్ద గొడవలు జరగడం ఇక్కడ సాధారణంగా కనిపిస్తుంది. ఇటువంటి ఘటనే అధికారులకు పెద్ద తలనొప్పి తెచ్చింది. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం.. గ్రామానికి చెందిన సూర్య నారాయణ, చంద్రశేఖర్ లు బంధువులే.. అయితే వీరిలో సూర్య నారాయణ మొదట గ్రామానికి చివరగా ఇల్లు కట్టుకున్నారు. తర్వాత ఆ బజారులో ఇల్లు రావడం మొదలైంది. ఆ తర్వాత అదే బజారులో సిమెంట్ రోడ్డు కూడా వేశారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. అయితే సూర్య నారాయణ ఇంటి మెట్లు సిమెంట్ రోడ్డు మీదకు వచ్చాయి. దీంతో చంద్రశేఖర్ మెట్లు రోడ్డు మీదకు రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సూర్య నారాయణ ఎందుకు వచ్చిన గోలంటూ మెట్లు తొలగించారు. ఈ క్రమంలో ఎటువంటి గొడవలు లేకుండా అందరూ సిమెంట్ రోడ్డును ఉపయోగించుకుంటున్నారు.కొద్దీ కాలం తర్వాత చంద్రశేఖర్ కూడా ఇంటి నిర్మాణం మొదలు పెట్టి పూర్తి చేశాడు. అయితే అతని మెట్లు కూడా సిమెంట్ రోడ్డు మీదకు వచ్చాయి. తను మెట్లు కట్టినప్పుడు అభ్యంతరం వ్యక్తం చేసిన చంద్రశేఖర్ ఏవిధంగా రోడ్డుపైకి మెట్లు కడతాడంటూ సూర్య నారాయణ ప్రశ్నించాడు. అయితే తప్పేముంది కొద్దిగానే కదా మెట్లు రోడ్డు మీదకు వచ్చిదంటూ చంద్రశేఖర్ సమాధానం చెప్పాడు. దీంతో సూర్య నారాయణకు చిర్రెత్తుకొచ్చింది.దీంతో ఏకంగా సిమెంట్ రోడ్డుకు అడ్డంగా గోడనే కట్టేశాడు సూర్య నారాయణ. తన మెట్లు అడ్డుగా ఉన్నాయంటే తాను తొలగించానని, అయితే చంద్రశేఖర్ మాత్రం వితండ వాదానికి దిగాడం ఏంటనే కోపంతో ఏకంగా రోడ్డుకి అడ్డంగా గోడనే కట్టేశానంటున్నాడు సూర్య నారాయణ. అయితే సిమెంట్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టడంతో మిలిగిన వారికి ఇబ్బందిగా మారింది. అధికారులు జోక్యం చేసుకొని గోడను తొలగించాలంటున్నారు స్థానికులు. అయితే పంచాయితీ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## 'ప్రపంచ నాయకులంతా ఏక తాటిపైకి రావాలి'.. కాప్28లో సమ్మిట్‌లో సద్గురు





ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02: కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ 28వ సమ్మిట్ దుబాయ్ వేదికగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, యూకే ప్రధాని రిషి సునక్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో పాటు పలు దేశాలకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు.ఇక ఈ వేడుకులకు సేవ్ సాయిల్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సదగ్గురు జగ్గీ వాసుదేవన్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం ఇచ్చారు. ఆయన తన ప్రసంగంలో మట్టి ప్రాధాన్యతను వివరించారు. మట్టి కాపాడటంలో ప్రపంచ నాయకులందరూ ఏకతాటిపై రావాలని.. ప్రజల్లో విశ్వాసం నింపాలని సద్గురు కోరారు. ఈ విషయమై సద్గురు ట్విట్టర్ వేదికగా తన ఆలోచనలు పంచుకున్నారు.సద్గురు ట్వీట్ చేస్తూ.. 'మీరు ఎవరు.. మీరు ఏం నమ్ముతారు.. మీరు స్వర్గానికి వెళతారా.. నరకానికి వెళతారా అన్నది ముఖ్యం కాదు. అందరం ఒకే నేల నుంచి వచ్చాం. అదే మట్టి నుంచి వచ్చిన తిండి తింటున్నాం. చివరికి చనిపోయిన తర్వాత కూడా అదే మట్టిలోకి వెళ్తాం. మట్టి అనేది అంతిమ ఏకీకరణ. భూగ్రహం మీద మట్టి అక్షరాలా జీవనవైవిధ్యానికి తల్లి. సుసంపన్నమైన నేల లేనిది, జీవన వైవిధ్యం అసాధ్యం. జీన వైవిధ్యానికి తల్లిలాంటి మట్టి.. పునర్జీవన విధానాలను అమలు చేయడానికి.. ప్రజలను ప్రభావితం చేయడానికి నాయకులు కీలక పాత్ర పోషించాలి' అని సద్గురు పేర్కొన్నారు.ఇదిలా ఉంటే మట్టిని కాపాడుకోవాలనే సందేశాన్ని వివరిస్తూ సద్గురు 2022లో సేవ్ సాయిల్ ఉదమ్మాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని అంరత్జాతీయంగా విస్తరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సద్గురు బైక్‌పై యాత్ర నిర్వహించారు. 95% ఆహారానికి మూలమైన నేల అంతరించిపోయే ప్రమాదం భూమిపై జీవరాశులను ప్రమాదంలోకి నెడుతుందని వివరించారు. సద్గురు 100 రోజుల, 30,000 కిలోమీటర్ల సోలో బైక్ యాత్రను ప్రారంభించి 3.91 బిలియన్ల మందిని చేరుకున్నారు.

## కూలే ప్రమాదంలో లీనింగ్ టవర్ .. ఇటలీ పట్టణంలో హై అలర్ట్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 02:** ఇటలీలో ప్రఖ్యాతి గాంచిన లీనింగ్ టవర్ శిథిల దశకు చేరకున్నది. ఆ టవర్ ఎప్పుడైనా కూలే ప్రమాదం ఉన్నది. ఇటలీలోని బొలొగ్నాలో ఉన్న ఆ టవర్‌ను గారిసెండ టవర్ అని కూడా పిలుస్తారు. దాదాపు వెయ్యి ఏళ్ల నుంచి ఆ టవర్ ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. అయితే ఇటీవల ఆ టవర్ ఎక్కువగా వంగుతోందని, దాని వల్ల ఆ టవర్ కూలే ప్రమాదం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.150 ఫీట్ల ఎత్తు ఉండే ఆ టవర్ 14వ శతాబ్ధం నుంచి సుమారు 4 డిగ్రీల వంగి ఉంటోంది. ఆ టవర్‌కు అనేక సార్లు మరమ్మత్తులు చేశారు. పీసా టవర్ తరహాలోనే గారిసెండా టవర్ కూడా వంగుతున్న విషయం తెలిసిందే. పీసా టవర్ మాత్రం 5 డిగ్రీలు వంగి ఉంటుంది.అకస్మాత్తుగా ఒకేసారి టవర్ పడిపోయే ఛాన్సు ఉందని, ఆ విపత్తు నుంచి తప్పించుకునేందుకు టవర్ చుట్టు మెటల్ కార్డన్ నిర్మించనున్నట్లు అధికారులుత తెలిపారు. ఒకవేళ టవర్ కూలితే నష్టాన్ని తగ్గించేందుకు మెటల్ కార్డన్‌ను నిర్మిస్తున్నారు.

## రేపటి నుంచి పార్లమెంట్.. సభ ముందుకు ఏడు బిల్లులు..!



**ఇయ్యాల్టి న్యూస్, డిసెంబర్ 02:** రేపు 4 వ తేదీ నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు–2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది.నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లాస్ (ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్టనున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాతాల్కిలిక పన్నుల సేకరణ బిల్లు–2023, కేంద్ర వస్తువులు–సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది.ప్రస్తుతం పెండింగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్‌ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
చూసి ముర్వాలే
ఆదివారం 03, డిసెంబర్ 2023


## గ్లామర్ డోస్ పెంచేసిన నియా శర్మ.. బ్లాక్ డ్రెస్‌లో హాట్ షోతో‌క్కిస్తోంది!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** బాలీవుడ్ హాట్ బ్యూటీ నియా శర్మ అందాల గురించి నెటిజెన్లకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మోడల్ గా కెరియర్ ప్రారంభించిన ఆమె ఆ తర్వాత టెలివిజన్ నటిగా కూడా పని చేసింది. టీవీ షోలతో పాటు నాగిని 4 సీరియల్స్ లో నటించి విపరీతమైన క్రేజ్ దక్కించుకుంది.రెండు అద్భుతమైన వెబ్ సిరీస్ లలో కూడా నటించి మరింత గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు టీవీ షోలు, మ్యూజిక్ వీడియోలు, సినిమాలతో ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన హాట్ హాట్ ఫొటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ రచ్చ చేస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేదికగా తన హాట్ హాట్ ఫొటోలను షేర్ చేసింది. అందులో అదిరిపోయే ఔట్ ఫిట్ లో కనిపించిన కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది.

....

## 15 ఏళ్లకే పెళ్లి.. పేదరికం నుంచి స్టార్ స్టేటస్.. అలా నరకం..

### స్కిల్ స్మిత లైఫ్ స్టోరీ తెలుసా?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02**: అందచందాలతో ఓ తరం కుర్రకారును ఉర్రూతలూగించిన సిల్క్ స్మిత గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఈ రోజు ఆమె జయంతి కావడం విశేషం. 1960 డిసెంబర్ 2న చెన్నైలోని తెలుగు కుటుంబంలోనే జన్మించింది. ఆమె అసలు పేరు విజయలక్ష్మి. ఆమె పేద కుటుంబంలో పుట్టింది. పెద్దగా చదువుకోలేకపోయింది. చిన్న వయస్సులోనే ఆమెకు తల్లిదండ్రులు పెళ్లి చేశారు. 15 ఏళ్లకే సిల్క్ స్మిత ఇష్టం లేకుండానే పెళ్లిపీటలు ఎక్కింది. కట్టుకున్నవాడు నరకం చూపిస్తుండటంతో ఓ రోజు ఇంట్లో నుంచి పారిపోయింది. అక్కడి నుంచి తన ఫ్రెండ్ మేకప్ ఆర్టిస్ట్ ఇంటికి వెళ్లింది. అక్కడే కొద్దిరోజులు ఉందని టాక్. దాంతో నెమ్మదిగా స్నేహితుడితో కలిసి సినిమా సెట్స్ కూ వెళ్లడం ప్రారంభించింది. అలా మేకప్ ఆర్టిస్ట్ గానూ మారింది. ఈ క్రమంలోనే డైరెక్టర్ ఆంథనీ ఈస్ట్ మ్యాన్ ఆమెకు మొదటిసారిగా సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారంట. ఆ తర్వాత తమిళ దర్శకుడు విను చక్రవర్తి సహాయంతో డాన్స్, యాక్టింగ్, ఇంగ్లీష్ నేర్చుకుంది. 1979లో వచ్చిన 'వండిచక్కరం' చిత్రంలో 'స్కిల్' పాత్ర పోషించింది. ఆ సినిమాతో బాగా పాపులర్ అయ్యింది. దాంతో స్కిల్ స్మితాగా పేరొందింది. 17 ఏళ్లు పాటు ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. దాదాపు 450కి పైగా సినిమాల్లో నటించి అలరించింది. ఈక్రమంలో జీవితంలో ఊహించని మలుపు చూసింది. పేద కుటుంబం నుంచి వచ్చి ఆమె స్టార్ స్టేటస్ దక్కించుకుని ఆశ్చర్యపరిచింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ తన డాన్స్ తో అదరగొట్టింది. మోహన్ లాల్, కమల్ హాసన్ లాంటి స్టార్లతో నటించి మెప్పించింది.అయితే, సిల్క్ స్మిత 35 ఏళ్లలోనే చనిపోవడం బాధాకరం. తన చివరి రోజుల్లో ఏర్పడిన పరిస్థితులతో నరకం చూసిందని ప్రచారం. ఆమె ఎవరికీ తెలియకుండా ఓ డాక్టర్ ను పెళ్లి చేసుకుందని, ఆయన మాయలో పడి ఫిల్మ్ ప్రొడక్షన్ స్థాపించి... తన డబ్బు మొత్తం పోగొట్టుకుందంట. ఓ రకంగా ఆమె డబ్బును దోచేశారని కూడా అంటుంటారు. ఏదేమైనా లాస్ట్ డేస్ లో చాలా ఇబ్బంది పడిందంట. చివరికి 1996 సెప్టెంబర్ 23న స్కిల్ స్మిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అప్పట్లో ఆమె సూసైడ్ నోట్ కూడా సంచలనంగా మారింది. ఏదేమైనా పేదరికం నుంచి వచ్చిన స్కిల్ స్మిత స్టార్ స్టేటస్ చూసి ఎందరో ఓరకంగా స్ఫూర్తినిచ్చారు.



## ఒక చేతిలో కొడవలి.. మరో చేతిలో నరికిన తల.. భయంకరంగా విశాల్ ఫస్ట్ లుక్!

- విశాల్, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా 'రత్నం'
- దర్శకత్వం వహిస్తున్న 'సింగం' ఫేమ్ హరి
- 'రత్నం' ఫస్ట్ లుక్ విడుదల చేసిన మేకర్స్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** తమిళ స్టార్ హీరో విశాల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటిస్తోంది. కార్తికేయన్ సంతానం, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'సింగం' సిరీస్ ఫేమ్ హరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ విడుదల చేశారు. ఒక వ్యక్తి తలను నరికి, దాన్ని చేత్తో పెట్టుకుని, మరో చేత్తో రక్తం కారుతున్న కొడవలిని పట్టుకుని విశాల్ భయంకరంగా ఉన్నారు. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూర్చారు. విశాల్ సినిమాకు డీఎస్పీ సంగీతాన్ని అందించడం ఇదే తొలిసారి

## యానిమల్‌లో రష్మిక బోల్డ్ సీన్లు వైరల్..

### హిందీలో అయితే అన్నింటికీ తెగిస్తారా? అసూయ వెళ్లగక్కుతున్న ట్రోలర్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02: రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన యానిమల్ మూవీ శుక్రవారం విడుదలైంది. బోల్డ్ కంటెంట్, హీరో వాడే లాంగ్వేజ్, కొన్ని సీన్ల విషయంలో అభ్యంతరం ఎదురవుతుంది. కానీ సినిమా మాత్రం క్రేజీగా ఉందని అంటున్నారు. సినిమా బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టించింది. ఈ మూవీ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా 110కోట్ల గ్రాస్ సాధించింది. జవాన్‌పఠాన్ రేంజ్ కలెక్షన్లుగా చెప్పొచ్చు. ఇదే ఊపు ఉంటే సినిమా వెయ్యి కోట్లు దాటడం ఈజీనే.అయితే ఈ సినిమాలో ప్రధానంగా బోల్డ్ కంటెంట్ గురించి చర్చ జరుగుతుంది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సెక్స్ గురించి, లేడీస్, ముఖ్యంగా మేల్‌కి సంబంధించిన ప్రైవేట్ పార్ట్ పై, ఫీలింగ్స్ పై డైలాగులు, ఆయా సీన్లు శృతి మించినట్టుగా ఉన్నాయనే పెదవి విరుపు వినిపిస్తుంది. కానీ ఆయా సీన్లలోనే కామెడీ ఉండటంతో చాలా వరకు ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా యూత్, మాస్ ఆడియెన్స్ దీన్ని ఎంజాయ్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇదిలా ఉంటే రష్మిక మందన్నా సైతం ఇప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఆమె కొన్ని సీన్లలో కనిపించిన తీరు ఆశ్చర్యపరుస్తుంది. గతంలో అంతకు ముందే ఏ సినిమాలోనూ ఇంత బోల్డ్ గా కనిపించలేదు రష్మిక. ఇందులో బెడ్ సీన్లు చేసింది. లిప్ లాక్ సీన్లకి కొదవే లేదు. ఇంట్లో పేరెంట్స్ ముందు, ఆ తర్వాత ఫ్లైట్‌లో అయితే కొదవే లేదు. ఆ సమయంలో వచ్చే పాటలో ఓ రకంగా తెగింపుకి సిద్ధమైందని అంటున్నారు ట్రోలర్స్.మరోవైపు రణ్ బీర్ కపూర్ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఆమె ఏకంగా డ్రెస్ విప్పి బ్రాలో కనిపించడం షాకిచ్చింది. రష్మిక గతంలో ఎలా ఉంది, ఇందులో ఎలా చేసిందని ముక్కున వేలేసుకుంటున్నారు. మరోవైపు రణ్ బీర్ కపూర్ ఆమెని బ్రా లాగి కొట్టడంతో వీపు భాగం కమిలిపోతుంది. దీంతో అప్పుడు బెడ్‌పై బ్యాక్ చూపించిన తీరు, ఆ సీన్లు సైతం టూ మచ్‌గా, బోల్డ్ గా అనిపించాయి. ఇక ఛాన్స్ దొరికితే లిప్ లాక్ సీన్లతో రెచ్చిపోవడం కుర్రాళ్లకి కిక్ ఇచ్చినా, ఫ్యామిలీ ఆడియెన్స్ ని మాత్రం బాగా ఇబ్బంది పెడుతుంది. మరోవైపు సెక్స్ కి సంబంధించిన చర్చ ఓపెన్‌గా చేసుకోవడం, ఇక్కడనా, అక్కడనా.. ఇలా మరీ ఓపెన్‌గా మాట్లాడుకునే సీన్లు సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇదే సినిమాకి హైలైట్‌గా నిలుస్తున్నాయి. అయితే ఇలాంటి సీన్లలో రష్మిక కనిపించడమే ఇక్కడ షాకిచ్చే అంశం. దీంతో దీనిపై ట్రోలర్స్ అసూయ చెందుతున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ ఫ్యాన్స్ రచ్చ చేస్తున్నారు. సౌత్‌లో ఇలా పద్ధతిగా కనిపిస్తారు. కానీ నార్త్ కి వెళితే మారిపోతారని, అక్కడ ఏమైనా చేయడానికి సిద్ధమవుతారని అంటున్నారు. హిందీలోకి వెళితే ఎలాంటి హద్దులు కనిపించవని, ఎంతకైనా తెగిస్తారని కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి రచ్చ చేస్తున్నారు. రష్మిక ఇలా చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఆమె ఇంటిమేట్ సీన్లకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.



## ఒక్క హిట్ కొట్టకున్నా ఆఫర్లను అందుకుంటూ దూసుకెళ్తోంది. ఆమె

### ఎవరో కాదు.. ముద్దుగుమ్మ కేతిక శర్మ.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** కేతిక శర్మ సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వకముందే సోషల్ మీడియా ద్వారా సెన్సేషన్ అయింది. ఇందులో తన ఫాలోవర్లను అలరించి క్రేజ్ తెచ్చుకుంది. 2016లో వచ్చిన 'థగ్ లవ్' అనే వీడియోతో కేతిక శర్మ నేషనల్ రేంజ్ క్రేజ్‌ను అందుకుంది. దీంతో ఈ బ్యూటీ పేరు హాట్ టాపిక్ అయిపోయిందిసోషల్ మీడియాలో సెలెబ్రిటీగా మారిన తర్వాత కేతిక శర్మ.. పూరీ జగన్నాథ్ కుమారుడు ఆకాశ్ హీరోగా నటించిన 'రొమాంటిక్' మూవీతో హీరోయిన్‌గా కెరీర్‌ను ఆరంభించింది. టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఆశించిన ఆరంభాన్ని అందుకోలేకపోయినా.. కేతిక శర్మకు ఆఫర్లు వెల్లువెత్తాయి. దీంతో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చింది.నాగశౌర్య హీరోగా నటించిన 'లక్ష్య'లోనూ కేతిక శర్మ హీరోయిన్‌గా చేసింది. కానీ, ఇది కూడా విజయాన్ని సొంతం చేసుకోకుండా ఆమెకు షాకిచ్చిందిఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ – సాయి ధరమ్ తేజ్ కాంబోలో తెరకెక్కిన 'బ్రో' మూవీలోనూ కేతిక శర్మ హీరోయిన్‌గా చేసింది. ఈ సినిమా కూడా నిరాశనే మిగిల్చింది. కేతిక శర్మ సోషల్ మీడియాలో కేవలం అప్‌డేట్లకు మాత్రమే పరిమితం అవడం లేదు. ఇందులో ఈ సుందరాంగి విపరీతంగా అందాలను ఆరబోస్తోంది. కేతిక ఈ మధ్యన డోసు పెంచేసి మరీ రెచ్చిపోతోంది. ఇలా తన హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తూనే ఉంటోంది. వీటిలో తన అందాలను చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతూ.. ఇంటర్నెట్‌ను షేక్ చేసి పడేస్తోంది.



## యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తున్న 'సలార్' ట్రైలర్.. అప్పుడే 100 మిలియన్ మార్క్!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02**: పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న తెలుగు సినిమాల్లో సలార్ ఒకటి. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ , ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్ నెట్టింట వైరల్ అవుతూ.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఇదిలా ఉంటే డిసెంబర్ 1న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే 'నీకోసం ఎరైనా అవుతా.. సొరైనా అవుతా.. నీ ఒక్కడికోసం.. నువ్వెప్పుడు పిలిచినా నేనిక్కడికొస్తా.. అంటూ పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో వచ్చిన ఈ ట్రైలర్ ప్రభాస్ అభిమానులకు గూజ్‌బంప్స్ తెప్పిస్తుంది. ఇక కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో విడుదల చేసిన ఈ ట్రైలర్ తాజాగా యూట్యూబ్?లో రికార్డులు బద్దలు కొడుతుంది.

## బ్యాక్ లెస్ డ్రెస్‌లో కపూర్ బ్యూటీ కవ్వింతలు.. ఇంత హాట్‌గా ఎప్పుడూ చూడలేదంటూ కామెంట్లు !



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** వాణీ కపూర్.. ఆహా కల్యాణం సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టిందీ ముద్దుగుమ్మ. అంతకు ముందు ఏడాదే శుద్ధ దేశీ రొమాన్స్ అనే హిందీ చిత్రంలోనూ నటించి ఫుల్ క్రేజ్ సంపాధించుకుంది. ఈమె చేసింది రెండు చిత్రాలే అయినా ఆమె అందం, అభినయానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. 35 ఏళ్ల వయసు కల్గిన ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన హాట్ ఫొటోలను షేర్ చేస్తూ కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేధికగా అందమైన హాట్ ఫొటోలను షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డ్రెస్ వేసుకొని బ్యాక్ లెస్ అందాలను చూపించింది. బెడ్డుపై అదిరిపోయే ఫోజులు పెడుతూ కూర్చుని నెటిజెన్లకు పిచ్చెక్కిస్తోంది. వాణీ కపూర్ ఫొటోలు చూసిన నెటిజెన్లు పెద్ద ఎత్తున లైకులు, కామెంట్లు, షేర్లతో రెచ్చిపోతున్నారు

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838